
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 11 | బుధవారం 7 జనవరి 2026 | పేజీలు : 4 | వెల : 3/-



# పోలవరం ప్రాజెక్టును త్వరలో జాతికి అంకితం చేస్తాం

- గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పోలవరానికి అభ్యంతరం చెప్పడం సరికాదు
- "సముద్రంలో కలిసే నీళ్లు ఎవరైనా వాడుకోవచ్చు
- రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడటం సరికాదు
- అక్కడి ప్రజలు కూడా ఆలోచించాలి

విశాఖ వరకు పోలవరం నీళ్లను తీసుకెళ్తాం

ప్రాజెక్ట్ పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి పోలవరం**

గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పోలవరానికి అభ్యంతరం చెప్పడం సరికాదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరం నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. "సముద్రంలో కలిసే నీళ్లు ఎవరైనా వాడుకోవచ్చు. నీటి విషయంలో రాజకీయాలు చేయవద్దని తెలంగా ణను కోరుతున్నా. రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడటం సరికాదు. అక్కడి ప్రజలు కూడా ఆలోచించాలి. తెలుగు జాతి ఒక్కటే.. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. ఇద్దరి మధ్య విరోధాలు పెరిగి ఆనందించే పరిస్థితి రాకూడదు. భావోద్వేగాలతో -

మిగతా3లో





# మిరప రైతులకు భరోసా



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

మిర్చి ధరల విషయంలో గతేడాది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో, ఈసారి అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడానికి సమీక్ష సమావేశం నిర్వహించామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గుంటూరులోని వ్యవసాయ మార్కెటింగ్ కార్యాలయంలో మిర్చి ధరలపై నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఈ ఏడాది మిర్చి ధరలు ఆశాజనకంగా ఉన్నాయని చెప్పారు. గతేడాది ధరలు అధికంగా ఉండటంతో రైతులు -

మిగతా3లో

## ఉద్యోగి అకాలంగా మృతి చెందితే రూ. కోటి పరిహారం

**– ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్**



(అంకుశం, అమరావతి, జనవరి 7) ప్రభుత్వ ఉద్యోగి విధి నిర్వహణలో ఉండి అకాలంగా మృతి చెందితే రూ. కోటి ప్రమాద బీమ పరిహారం ఇవ్వనున్నట్లు ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీత ప్యాకేజీపై ఎస్‌బీఐతో అవగాహన ఒప్పందం చేసుకున్న ఫలితంగా ఆ మొత్తం అందుతుందన్నారు. ఆర్థిక శాఖలో అసిస్టెంట్ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్న ఎన్. కుసుమ కరుణ కుమారి 2025 మే 3న అకాల మరణం చెందిన నేపథ్యంలో ఉద్యోగి కుటుంబ సభ్యులకు రూ.1 కోటి బీమా సొమ్మును మంత్రి పయ్యావుల కేశవ్ అందజేశారు.

# సాగులో వైవిధ్యం.. భూమికి రక్షణ కవచం

- రైతుల ఆదాయం పెంచాలి
- అటవీ, ఉద్యాన శాఖ సమీక్షలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- 50 శాతం గ్రీన్ కవర్ ప్రణాళికల అమలులో ఉద్యాన శాఖ పాత్ర కీలకం
- భూ మాతను రక్షించుకుంటూ, రైతుల ఆదాయం పెంచే విధంగా ప్రణాళికలకు రూపకల్పన చేయాలి
- పండ్ల తోటల్లో విభిన్న జాతుల మొక్కలు సాగు చేయడం ద్వారా భూసారాన్ని పెంచడంతోపాటు వాతావరణాన్ని రక్షించుకోవచ్చు




**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

విభిన్న రకాల పంటల సాగుకు రైతులను ప్రోత్సహించి వారికి ఆదాయం పెంచాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు. బుధవారం ఆయన అటవీ, ఉద్యాన శాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యాన సాగులో వైవిధ్యండ భూమికి రక్షణ కవచం లాంటిది. 50 శాతం గ్రీన్ కవర్ ప్రణాళికల అమలులో ఉద్యాన శాఖ పాత్ర కీలకం. భూ మాతను రక్షించుకుంటూ, రైతుల ఆదాయం పెంచే విధంగా ప్రణాళికలకు రూపకల్పన చేయాలి. పండ్ల తోటల్లో విభిన్న జాతుల మొక్కలు సాగు చేయడం ద్వారా భూసారాన్ని పెంచడంతోపాటు వాతావరణా న్ని రక్షించుకోవచ్చని తెలిపారు. 50 శాతం గ్రీన్ కవర్ ప్రణాళికలపై అటవీ, ఉద్యాన శాఖల ఉన్నతాధికారులతో చర్చించారు. గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 50 శాతం గ్రీన్ కవర్ అంశాలపై టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చర్యల్లో భాగంగా

- మిగతా3లో

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. మరో ఇద్దరికి సిట్ నోటీసులు



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్**

ఫోన్ ట్యాపింగ్ కేసు కీలక మలుపులు తిరుగుతోంది. దర్యాప్తు ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో ముఖ్య నేతలు తెరపైకి వస్తున్నారు. ఇప్పటి వరకు పోలీస్ అధికారులు, ప్రైవేటు వ్యక్తుల చుట్టే తిరిగిన దర్యాప్తు, తాజాగా ప్రజాప్రతినిధుల వైపు మళ్లింది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంల ఏర్పాటైన సిట్ కేసును వేగంగా దర్యాప్తు చేస్తోంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చింది. గురువారం ఉదయం హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. ప్రతిపక్ష నేతగా రేవంత్ రెడ్డి ఉన్నప్పుడు కొండల్ రెడ్డి ఫోన్ ట్యాప్ అయినట్లు గుర్తించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో

- మిగతా3లో

## పెద్ద పెద్ద కంపెనీలకు తక్కువ ధరకు భూములు ఇస్తే తప్పేంటి?



# వైసీపీలో అమలాపురం ఫైట్

**కాకినాడ :** సాధారణంగా ఎన్నికలు దగ్గరపడుతుండడంతో సీట్లు దక్కించుకునేందుకు నేతలు పోటీ పడుతుంటారు.. దానికోసం ప్రచార అస్త్రాలతోపాటు ప్రజలతో మమేకమవ్వడం, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం.. అధినేతలను, ముఖ్యనేతలను కలుసుకుని తన గుర్తింపును పదిలపరచుకోవడం వంటివి చూస్తుంటాం.. కానీ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలో ప్రతిపక్షపార్టీ వైఎస్సార్ సీపీలో పరిస్థితి దీనికి భిన్నంగా మారింది.. సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల కాలం ఉన్నా వైసీపీ నాయకులు వైసీపీ అసెంబ్లీ సీటు కోసం నానా హైరానా పడుతున్నారు.. బరిలో మేమున్నామంటే మేమున్నామంటూ నియోజకవర్గ సమన్వయ కర్తతో సంబంధం లేకుండా ఎవరికివారు తమ ఉనికిని చాటుకునేందుకు కాపాడుకునేందుకు వీర ప్రయత్నాలు చేస్తున్నారు.. 2012 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘోర పరాజయం తరువాత చాలా నియోజకవర్గాల్లో వైసీపీ నేతలు సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు.. ఇదే తీరు అంబేడ్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం నియోజకవర్గంలోకూడా కనిపించింది.. అయితే వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ మార్పు తరువాత అనూహ్యమైన మార్పు కనిపిస్తోంది.. అమలాపురం నియోజకవర్గంలో తిరుగులేని పాత్ర పోషించిన మాజీ మంత్రి విశ్వరూప్ నియోజకవర్గానికి దూరమవ్వడం.. ఆయన కుమారుడు శ్రీకాంత్ నాయకత్వాన్ని అంగీకరించని కొందరు పార్టీ నేతలు పక్కచూపులు చూడడం.. మొత్తం మీద నియోజకవర్గంలో వైసీపీ ఐక్యతా రాగం బీటలువారి రిజర్వుడు కేటగిరిలో ఉన్న కొందరు నాయకులు తమ ఉనికిని చాటుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి.. ఇటీవల ఉప్పలగుప్తంలో జరిగిన జగన్ జన్మదిన వేడుకలో ప్రోటోకాల్ పాటించలేదంటూ ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ అసహనం వ్యక్తం చేస్తూ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయముందని, అధిష్టానం ఎవరికి సీటు ఇచ్చినా వారి గెలుపుకోసం పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.. అంటే అమలాపురం వైసీపీలో సీటు కోసం హీటు పెరిగిందా అన్న సెటైర్లు వినిపిస్తున్నాయి.. అమలాపురం పార్లమెంటు స్థానం నుంచి తొలిసారిగా ఎంపీగా పోటీచేసి విజయం సాధించిన మాజీ ఎంపీ చింతా అనురాధ ఇటీవల కాలంలో తన స్పీడు పెంచారు.. మొన్నటి ఎన్నికల్లో సీటు దక్కకపోవడంతో నియోజకవర్గానికి చాలా కాలం దూరమయ్యారు.. అయితే ఎన్నికల సమయంలో మాత్రం అడపా దడపా ప్రచారంలో పాల్గొన్న అనురాధ మొత్తం మీద సీఈసీ సభ్యురాలిగా పదవిని తెచ్చుకోగలిగారు. దీంతో అప్పటి నుంచి స్పీడు పెంచిన అనురాధ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు.. ఓ పక్క పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూనే ప్రత్యేకంగా తన వర్గంతో పరామర్శల నుంచి పలుకరింపుల వరకు ఒక్క రోజులో అనేక చోట్ల చుట్టేస్తున్నారు.. అంతటితో ఆగక సోషల్ మీడియా వేదికగా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఎంపీ అనురాధ వెంట నడుస్తున్నవారిలో ఎక్కువ మంది గతంలో మాజీ మంత్రి విశ్వరూప్ అనుచర వర్గమే ఉండడం కనిపిస్తోంది.. ఉప్పలగుప్తంలో జరిగిన జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలో మాజీ మంత్రి విశ్వరూప్, నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీకాంత్, ఎమ్మెల్సీలు ఫోటోలు లేకుండానే ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం అక్కడి వారు చింతా అనురాధా నాయకత్వాన్ని బలపరుస్తున్నట్టు చెప్పకనే చెప్పినట్లయ్యింది.. గుడ్ సీడ్ ఫౌండేషన్ ద్వారా విస్తృతంగా సేవాకార్యక్రమాలు నిర్వహించే వైసీపీ సీనియర్ నాయకుడు కుంచే రమణారావు ఇటీవల కాలంలో పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డిని తరచూ కలవడం, ఇటీవల జరిగిన జగన్ జన్మదిన వేడుక సందర్భంగా భారీ స్థాయిలో హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడం ఎప్పటిలానే కనిపించినా ఈ ఏడాది అయితే మరింత జోరు పెంచినట్లు కనిపిస్తోంది.. అయితే గత కొన్ని నెలలుగా ఒకప్పుడు మాజీ మంత్రి విశ్వరూప్ అత్యంత సన్నిహితులుగా మెలిగిన వారిలో కొంత మంది రమణారావు వెంట కనిపిస్తున్నారు.. జగన్ అజెండాతో కొంత మంది పార్టీ యువత చేస్తున్న కార్యక్రమాలను ప్రోత్సహించడం, నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేయడంతోపాటు ఆ వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ తన ఉనికిని చాటుకునేందుకు మరింత స్పీడు పెంచినట్లు కనిపిస్తోంది.. ఇదిలా ఉంటే మాజీ ఎంపీ అనురాధ, రమణారావు పలు కార్యక్రమాలకు కలిసి పాల్గొనడం ఆ కార్యక్రమాల్లో నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీకాంత్ కానీ, ఇతర ముఖ్యనేతలు కనిపించకపోవడంపై చర్చ సాగుతోంది..నియోజకవర్గంలో మాజీ మంత్రి విశ్వరూప్ అనుచర వర్గంలో చాలా మంది పక్కచూపులు చూడడం ఇంతకాలం అసంతృప్తితోనే ఆయన వెంట నడిచారా అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.. ఓటమి తరువాత అందులోనూ నియోజకవర్గ కోఆర్డినేటర్ బాధ్యతల మార్పు తరువాత వర్గీయులకు వంక దొరికిందా అన్న చర్చ జరుగుతోంది.. ఇటీవల ప్రకటించిన పార్టీ పదవుల్లో ఆశపడి భంగపడ్డ వారు, అధికారంలో ఉన్నప్పుడు తమకేమీ ఉపయోగపడలేదన్న అసంతృప్తితోనే దూరమవుతున్నట్లు కొందరు చెబుతున్నట్లు తెలుస్తోంది.. అయితే ముఖ్య అనుచరగణంలో కొందరు మాత్రం విశ్వరూప్ వెంటే ఉండగా విశ్వరూప్ స్థానికంగా పెద్దగా ఉండకపోవడంతో వారు ఇటీవలకాలంలో సైలెంట్ అవుతున్నారు.. ఇక తప్పక నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీకాంత్ పిలుస్తున్నప్పుడు వెళ్లి హాజరవుతున్నట్లు తెలుస్తోంది.. రాబోయే ఎన్నికల పండుగ కోసం ఎదురు చూస్తున్న కొందరు వైసీపీ నాయకులు ముందే కూసిన కోయిల చందంగా ప్రచారార్భాటాలతో దూసుకుపోతుండగా మీరు కోనసీమకు మళ్లీ రావాలంటూ ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబుకు కొందరు వైసీపీ నాయకులు స్వాగతం పలుకుతున్నారని తెలుస్తోంది.. సోషల్ మీడియా వేదికగా కూటమి నేతలపై విరుచుకుపడుతున్న బొజ్జా ఐశ్వర్యకు వైసీపీ బెర్త్ ఖాయం అంటూ మరికొందరు జోష్యం చెప్పడం నియోజకవర్గంలో కనిపిస్తోంది.. ఎన్నికలకు చాలా సమయం ఉన్నా మొత్తం మీద అమలాపురం వైసీపీలో మాత్రం సీట్ కోసం హీట్ కనిపిస్తోంది..



# శీతాకాల సమావేశాలెప్పుడు?

**విజయవాడ :** చట్టసభల్లో బలమైన వాణిని వినిపించేందుకు ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటారు. అంటే శాసనసభ, శాసనమండలి అన్నమాట. అయితే ఏపీలో మాత్రం చట్టసభల్లో సీరియస్ నెస్ లేదు. రకరకాల కారణాలు చెప్పి సభ్యులు సభకు హాజరు కావడం లేదు. తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడంతో శాసనసభకు రామని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెబుతున్నారు. సాధారణంగా ప్రతిపక్షం ఉంటేనే శాసనసభకు ఒక ప్రత్యేకత వస్తుంది. అక్కడ ప్రభుత్వ వైఫల్యాలతో పాటు ప్రజాభిప్రాయం కూడా ప్రతిపక్షం ద్వారా వ్యక్తం అవుతుంది. కానీ దురదృష్టవశాత్తు ఏపీలో ప్రతిపక్షం అంటూ లేకుండా పోయింది. కేవలం 11 అసెంబ్లీ సీట్లు రావడంతో టెక్నికల్ గా ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా రాలేదు. రాజకీయ ఉద్దేశ్యంతోనే ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని జగన్ మోహన్ రెడ్డి చెబుతున్నారు. అయితే గతంలో ఇదే టెక్నికల్ ఇష్యూపై మాట్లాడారు జగన్మోహన్ రెడ్డి. ఇప్పుడు ఆయనే ప్రతిపక్ష హోదా అడుగుతున్నారు దానిని అధిగమించి.అయితే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో శీతాకాల అసెంబ్లీ సమావేశాలు పూర్తయ్యాయి. పొరుగున దాయాది రాష్ట్రమైన తెలంగాణలో సైతం అసెంబ్లీ శీతాకాల సమావేశాలు జరుగుతున్నాయి. అయితే ఏపీలో మాత్రం సమావేశాలు జరగలేదు. సాధారణంగా నవంబర్ నుంచి జనవరి వరకు ఈ శీతాకాల అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలి. కానీ ఎందుకో ఏపీలో మాత్రం ఆ పరిస్థితి లేదు. జనవరి రెండో వారంలో సమావేశాలు ఉంటాయని అప్పట్లో వార్తలు వచ్చాయి. స్పీకర్ నుంచి కానీ.. డిప్యూటీ స్పీకర్ నుంచి కానీ ఎటువంటి స్పష్టత లేదు. ఈనెల 18 వరకు ఎలాగూ సంక్రాంతి సెలవులు కొనసాగుతాయి. సమావేశాలు పెట్టడం కుదరదు కూడా. అయితే 25 లోగా సమావేశాలు నిర్వహిస్తారని? ఐదు నుంచి ఆరు రోజులు కొనసాగిస్తారని తెలుస్తోంది.గతంలో శాసనసభ అంటే ఒక గౌరవభావంతో చూసేవారు. ఏడాదికి మూడు నుంచి నాలుగు సార్లు శాసనసభ సమావేశాలు జరిగేవి. వేసవి కాల సమావేశాలు, వర్షాకాల సమావేశాలు, చివరిసారిగా శీతాకాల సమావేశాలు జరిపేవారు. అత్యవసర తీర్మానాల కోసం? అత్యవసర సమావేశాలు కూడా నిర్వహించేవారు. కానీ ఎప్పుడైతే అసెంబ్లీకి ప్రతిపక్షం బహిష్కరిస్తుందో.. ఆ సీరియస్ నెస్ తగ్గుతూ వస్తోంది. ఇప్పుడు కూడా వైసిపి బహిష్కరించడంతో శాసనసభకు పెద్దగా ప్రాధాన్యత లేకుండా పోతోంది. అందుకే సీఎం చంద్రబాబు సొంత పార్టీ ఎమ్మెల్యేలను సైతం ప్రతిపక్ష పాత్ర పోషించాలని సూచించారు. అయితే ప్రతిపక్షం లేనిదే శాసనసభకు అంత హుందాతనం రాదు. బహుశా ఆ కారణంతోనే శాసనసభ సమావేశాల విషయంలో సరైన నిర్ణయాలు రాలేదని తెలుస్తోంది.



# రాజకీయాలకు విష్ణుకుమార్ రాజు గుడ్ బై

**విశాఖపట్టణం :** బిజెపిలోఆయన సీనియర్ మోస్ట్ లీడర్. మొన్నటి ఎన్నికల్లో గెలిచేసరికి మంత్రి పదవి వస్తుందని భావించారు. పాత తరం బిజెపి నాయకుడు కావడంతో ఇట్టే అవకాశం ఇస్తారని అంచనా వేశారు. ఆపై చంద్రబాబుతో ఉన్న సాన్నిహిత్యంతో తనకి పదవి తప్పదని నమ్మకం పెట్టుకున్నారు. అయితే వివిధ సమీకరణలో భాగంగా ఆయనకు మంత్రి పదవి దక్కలేదు. బిజెపిలో సైతం తగినంత ప్రాధాన్యం లేదు. అందుకే వచ్చే ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకోవాలని ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. బిజెపిలో ఇది హాట్ టాపిక్ గా మారింది. ఇంతకీ ఎవరు ఆ నేత? అంటే విష్ణుకుమార్ రాజు. విశాఖ ఉత్తర నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే2014 ఎన్నికల్లో గెలిచారు విష్ణుకుమార్ రాజు విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి. అప్పట్లో కూడా టిడిపి అధికారంలోకి వచ్చింది. బిజెపి రాష్ట్ర ప్రభుత్వంలో చేరింది. అప్పుడు కూడా రెండు మంత్రి పదవులు వచ్చాయి. ఒకటి కామినేని శ్రీనివాస్ కు ఇచ్చారు. ఇంకొకటి మాణిక్యాలరావు దక్కించుకున్నారు. విష్ణుకుమార్ రాజు శాసనసభ పక్ష నేతగా ఉండేవారు. అయితే టిడిపి భాగస్వామ్య పక్షంగా బిజెపి వ్యవహరించేది. చంద్రబాబు నాయకత్వాన్ని విష్ణుకుమార్ రాజు సమర్థించేవారు. 2018లో ఎన్డీఏ నుంచి బయటకు వెళ్లిపోయింది తెలుగుదేశం. ఆ సమయంలో కూడా చంద్రబాబు పట్ల గౌరవం గానే ఉండేవారు విష్ణుకుమార్ రాజు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొంతమంది బీజేపీ నేతలు చంద్రబాబుకు వ్యతిరేకంగా ప్రకటనలు చేసేవారు. ఆ సమయంలో సైతం విష్ణుకుమార్ రాజు చంద్రబాబుకు అనుకూలంగానే ప్రకటనలు చేసేవారు. 2024 ఎన్నికల్లో పొత్తు కుదరడం, టిడిపి కూటమి గెలవడంతో తనకు తప్పకుండా మంత్రి పదవి దక్కుతుందని ఆశలు పెట్టుకున్నారు విష్ణుకుమార్ రాజు. అయితే అటువంటిదేమీ లేకపోవడంతో తీవ్ర ఆవేదనతో ఉన్నారటభారతీయ జనతా పార్టీలో సైతం విష్ణుకుమార్ రాజుకు పెద్దగా ప్రాధాన్యత దక్కడం లేదు. అది ఆయనకు ఇబ్బందికరంగా మారింది. ఒకానొక దశలో బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవికి విష్ణుకుమార్ రాజు పేరు ప్రముఖంగా వినిపించింది. అయితే ఇప్పుడు పార్టీలో సైతం పెద్దగా ప్రాధాన్యత లేకపోవడం.. విశాఖకు వస్తున్న మెరుగైన ప్రాజెక్టులన్నీ ఇతర ప్రాంతాలకు పరిమితం కావడంతో ప్రజల నుంచి ఓ రకమైన అసంతృప్తి స్వరం వినిపిస్తోంది. అనుకున్నది సాధించలేకపోతున్నానన్న ఆవేదన ఆయనలో ఉంది. అందుకే 2029 ఎన్నికల్లో క్రియాశీలక రాజకీయాలకు గుడ్ బై చెప్తానని అనుచరుల వద్ద వ్యాఖ్యానిస్తున్నారు. అయితే తన కుమార్తెను రంగంలోకి దించేందుకు రాజుగారు అలా మాట్లాడుతున్నారని అనుచరులు చెబుతున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో?

## నీళ్లపై రాజకీయాలు చేయొద్దు

-మొదటిపేజీ తరువాయి

ఆటలు ఆడటం మంచిది కాదు. ప్రజల కోసం రాజకీయాలు చేస్తే మంచిదే. ఆర్టీఎస్‌లో నీళ్లు రాకుంటే జూరాల నుంచి నీళ్లు తెచ్చి మహబూబ్‌నగర్‌కు ఇచ్చాం. దేవాదుల, కల్వకుర్తి నేనే ప్రారంభించా. దేవాదులను మరింత ముందుకు తీసుకెళ్లండి.. ఎవరు వద్దన్నారు? ఈ మధ్య కొందరి మాటలు చూస్తే.. రాజకీయాలు నాకే అర్థం కాలేదు. గోదావరి నదికి ఎగువన దేవాదుల ప్రాజెక్టు ఉంది. దేవాదుల నుంచి నీళ్లు వస్తే పోలవరానికి వస్తాయి. కిందకు వచ్చే నీళ్లకు మీరు అభ్యంతరం చెబితే ఏమైనా అర్థం ఉందా? ఆరోజు మంజీరాకు నీళ్లు తీసుకెళ్లారు.. అప్పుడు స్వాగతించాం. గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పూర్తి చేసుకోండి. దేవాదులకు మేం ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. నీళ్లు పొదుపు చేస్తే తెలంగాణకు కూడా లబ్ధి కలుగుతుంది. మిగిలిన నీరు సాగర్, శ్రీశైలంలో నిల్వ చేస్తే తెలంగాణ కూడా వాడుకోవచ్చు. కృష్ణా నదిలో నీళ్లు తక్కువ ఉన్నప్పుడు పైన ప్రాజెక్టులు కడితే నష్టం. కృష్ణా డెల్టాను కాపాడి గోదావరిని అనుసంధానం చేసుకుంటే ఇబ్బంది ఉండదు. రాయలసీమ ఎత్తిపోతలపై చేసిన వ్యాఖ్యల్లో అర్థం లేదు. అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందని భావిస్తున్నారు.సముద్రంలోకి వెళ్లే నీటిని అడ్డుకుంటే లాభాలు ఉంటాయి..నష్టాలు ఉంటాయి.

**వైకాపా వల్లే పోలవరం ఆలస్యం..**

గత వైకాపా ప్రభుత్వం వల్లే ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడానికి ఆరేడు ఏళ్లు ఆలస్యమైంది. ఐఐటీ హైదరాబాద్ నిపుణులు చెప్పాకే డయాఫ్రం వాల్ పాడైందని గత ప్రభుత్వంలోని వారికి తెలిసింది. భవిష్యత్తులో వచ్చే విపత్తులను దృష్టిలో ఉంచుకొని కొత్త డయాఫ్రం వాల్ కడుతున్నాం. ఫిబ్రవరి 15కల్లా డయాఫ్రం వాల్ పూర్తి చేస్తాం. రాయలసీమ ఎత్తిపోతలపై ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అనుమతులు లేని ప్రాజెక్టులు ప్రారంభించి రూ.2వేల కోట్లు ఖర్చు పెట్టారు. ఎన్జీటీకి రూ.100 కోట్ల జరిమానా కట్టారు. ముచ్చుమర్రి ఇప్పటికే ఉంది.. అక్కడి నుంచి నీళ్లు తెచ్చుకోవచ్చు. వైకాపా పాలనలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు జరుగుతోంది. కేవలం దర్యాప్తుల పేరుతోనే కాలయాపన చేస్తే చాలా కాలం పడుతుంది. వైకాపా కుప్పకూల్చిన వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం" అని సీఎం అన్నారు. సమావేశంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సాగులో వైవిధ్యం.. భూమికి రక్షణ కవచం

-మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశం జరిగింది. గ్రీన్ కవర్ పెంపులో ఉద్యాన శాఖ పాత్ర, పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్యం తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. "గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 2047 నాటికి రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ సాధన అంశాలను కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకోసం అన్ని ప్రభుత్వ రంగ శాఖలు అటవీ శాఖతో సమన్వయంతో ముందుకు వెళ్లాలి. గ్రీన్ కవర్ ఏర్పాటులో ఉద్యానవన శాఖ పాత్ర కీలకం. ఉద్యాన పంటల సాగులో వైవిధ్యం తీసుకురావడం ద్వారా అటు రైతుకీ, ఇటు భూమికీ ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలి. ఒకే పంటలో వివిధ రకాల జాతుల మొక్కలు అంతర పంటలుగా సాగు చేసే విధంగా రైతులను పోత్సహిం చాలి. సింథటిక్ మందుల వినియోగం తగ్గించేలా అవగాహన కల్పించాలి. తద్వారా భూమికి చేవ పెరుగుతుంది. జీవవైవిధ్యాన్ని రక్షించుకోవచ్చని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యాన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, రైతు సాధికారిత సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ్ కుమార్, నాచురల్ ఫార్మింగ్ సొసైటీ డైరెక్టర్ శ్రీనివాసులు, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## మిరప రైతులకు భరోసా

-మొదటిపేజీ తరువాయి

విపరీతంగా మిర్చి సాగు చేశారని, దాని ప్రభావంతో మార్కెట్లో సమస్యలు ఏర్పడ్డాయని వివరించారు. ఎంత విస్తీర్ణంలో మిర్చి సాగు చేస్తే ధరలు నిలకడగా ఉంటాయో రైతులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టంగా సూచించారని మంత్రి తెలిపారు. గత ఏడాది క్వింటాల్ కు రూ.11,750 మద్దతు ధర ఉందని చెప్పారు. ఈ ఏడాది 44 శాతం వరకు ఉత్పాదకత తగ్గిందన్నారు. క్రయ విక్రయాలకు అనుకూల వాతావరణం ఏర్పాటుకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గత ఏడాది 1.96 లక్షల ఎకరాలలో పండించడం జరిగిందని, ఈ ఏడాది 1.06 లక్షల ఎకరాలలో పండించడం జరిగిందని వివరించారు. డిసెంబర్ నుండి జూన్ వరకు పంట మార్కెట్ కు వస్తుందని తెలిపారు. 13.88 లక్షల మెట్రిక్ టన్నుల నిలువ సామర్థ్యం ఉందన్నారు. గత ఏడాది 6.62 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పాదకత ఉండగా, ఈ ఏడాది 5.39 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పాదకత ఉందని చెప్పారు. సీజన్ లో 45 వేల నుండి 55 వేల బస్తాలు మొత్తంగా లక్ష బస్తాలు వస్తాయని తెలిపారు. తేజ రకం మినహా మిగిలిన రకాలకు ధరలు ఆశాజనకంగా ఉందన్నారు. మార్కెట్ ఫీజు రూ.85.37 కోట్లు వసూలైందని తెలిపారు. కొంతమంది రైతులు మిర్చి నుంచి మొక్కజొన్న సాగుకు మళ్లారని తెలిపారు. రైతులు పండించే పంటలకు సరైన ధరలు రాక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించి ధరలను బట్టి పంటలను పండించేలా ఒక క్లస్టర్ విధానాన్ని తీసుకొచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారని తెలిపారు. వీటిపై రైతులకు పూర్తి అవగాహన కార్యక్రమాలు అదికారులు చేపట్టాలని సూచించారు. మార్కెట్ లో ఉన్న పోటీ ధరలు చెల్లించాలని రవాణా సంఘం ప్రతినిధులు మంత్రిని కోరారు. ఆకస్మిక వర్షాలు కురిస్తే మార్కెట్ యార్డులో ఉన్న బస్తాలు తడిసి పోతున్నాయని ఇందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయాలని రైతులు మంత్రిని కోరారు. రైతులకు మేలు చేసేందుకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ ఎం. విజయ సునీత, శాసన సభ్యులు నసీర్ అహ్మద్, గల్లా మాధవి, డి.సి.సి.బి చైర్మన్ హరిబాబు, ఎగుమతిదారులు, రైతులు, కొనుగోలుదారులు, కమిషన్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద పెద్ద కంపెనీలకు తక్కువ ధరకు భూములు ఇస్తే తప్పేంటి?

**విశాఖపట్నం:** అమరావతికి చట్టబద్ధత ఉంది కాబట్టే గత ప్రభుత్వం రాజధానిని తరలించలేకపోయిందని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. విశాఖపట్నంలో మీడియాతో లోకేశ్ మాట్లాడారు. ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకూ పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. పెట్టుబడుల విషయంలో దేశంలోనే టాప్‌లో ఉన్నామని గుర్తు చేశారు. "అమరావతికి మంచి విమానాశ్రయం కావాలి.. అందుకే భూసేకరణ చేస్తున్నాం. ప్రాజెక్టుల పూర్తికి సమయం పడుతుంది. శ్రీకాకుళం నుంచి అనకాపల్లి వరకు వేగంగా అభివృద్ధి జరుగుతోంది. ఎకరం 99 పైసలకే ఇస్తున్నారంటూ కొందరు ఆరోపణలు చేస్తున్నారు. పెద్ద పెద్ద కంపెనీలకు తక్కువ ధరకు భూములు ఇస్తే తప్పేంటి. రాష్ట్రంలో పెట్టుబడులు పెరగాలి.. మన యువతకు ఉద్యోగాలు రావాలి. ఆర్థిక రాజధాని విశాఖే. అందుకే ఇక్కడకి పెట్టబడులు వస్తున్నాయి. విశాఖకు ఐటీ, ఫార్మా, డేటా సెంటర్, స్టీల్ సిటీలు వస్తున్నాయి. అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేయాలనేదే కూటమి ప్రభుత్వ విధానం. సామాజిక మాధ్యమాల్లో వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టం" అని లోకేశ్ స్పష్టం చేశారు.



**నీటి వివాదంపై..**

"సముద్రంలో కలిసే వేల టీఎంసీలు కాపాడి రాయలసీమకు తీసుకెళ్తే తప్పేంటి? తెలంగాణ ప్రాజెక్టులకు మేం ఎక్కడా చిల్లు పెట్టలేదు. మిగిలిన నీళ్లను తెలంగాణ వాడుకోవచ్చు.. చెన్నైకు ఇవ్వొచ్చు. గతంలో పట్టిసీమ దండగని జగన్ అన్నారు. దాన్నే ఐదేళ్లు వాడుకున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత మాపై ఉంది" అని మంత్రి లోకేశ్ అన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేపట్టాలి

**– : డిఆర్ఓ ఏ.మలోల**





**అంకుశం న్యూస్అనంతపురం, జనవరి 07 :** అనంతపురం జిల్లాలో అనంతపురం నగరంలో జరిగేగణతంత్ర దినోత్సవ వేడుకల కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని డిఆర్ఓ ఏ.మలోల ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై ఆయా శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

– ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను బాగా నిర్వహించాలన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ ఓవరాల్ ఇంచార్జిగా ఉంటారన్నారు. జనవరి 26వ తేదీన నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఉదయం 9 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు ముందుగానే చేపట్టాలన్నారు. పెరేడ్ కోసం ఎన్సిసి, ఇతర స్కౌట్ విద్యార్థుల ఏర్పాటు చేయాలన్నారు. ప్రోటోకాల్ ఏర్పాట్లు చేయాలని ఆర్డీఓకి సూచించారు. జాతీయ సమైక్యత ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓకి సూచించారు. ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేయాలని, ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలు తెలియజేసేలా శకటాల ప్రదర్శన చేయాలని, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై స్టాల్స్ ఏర్పాటు అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. హాజరైన వారికి స్నాక్స్, వాటర్ అందించాలన్నారు. ప్రధాన వేదిక వద్ద స్టేజ్ డెకరేషన్, సిట్టింగ్ ఏర్పాట్ల వద్ద అవసరమైన చర్యలు తీసుకొని పనులను పూర్తి చేయాలన్నారు. జిల్లా ప్రగతిపై సందేశం సిద్ధం చేయాలన్నారు. వివిధ శాఖల ద్వారా ప్రతిభ కనబరిచిన ఉద్యోగస్తులకు అందించే ప్రశంసా పత్రాల వివరాలను వెంటనే కలెక్టర్ కార్యాలయానికి అందజేయాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకొని కార్యక్రమాలను విజయవంతం చేయుటకు కృషి చేయాలన్నారు.

– ఈ సమావేశంలో ఏఎస్పి రియాజ్ భాష, ఆర్డీఓ కేశవనాయుడు, డిఈఓ ప్రసాద్ బాబు, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, డిఈఓ ప్రసాద్ బాబు, డిఆర్డీఏ పిడి శైలజ, ఇంచార్జి జిల్లా వ్యవసాయ అధికారి రవి, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, హౌసింగ్ పిడి శైలజ, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్డీసి మల్లికార్జున, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి సమన్వయంతో కృషి చేద్దాంలి

**– "దిశా" సమీక్ష సమావేశంలో ఎంపీ, కమిటీ చైర్పర్సన్ బి.కె. పార్థసారథి**

**– కేంద్ర ప్రాయోజిత పథక కార్యక్రమాలలో నిర్దేశిత లక్ష్యాలను అధిగమించాలి**

**– జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్**




**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, జనవరి 7:** పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని హిందూపురం పార్లమెంటు సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశా) చైర్పర్సన్ బి.కె.పార్థసారథి అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో దిశా చైర్ పర్సన్, హిందూపురం ఎంపీ బి.కె.పార్థసారథి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సమా వేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్, ఎమ్మెల్యే పల్లె సింధురా రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశులు హాజరయ్యారు. సమావేశంలో దిశా చైర్ పర్సన్, హిందూపురం ఎంపీ బి.కె.పార్థసారథి మాట్లాడుతూ.... గత సమావేశంలో చర్చించిన అంశాలు, సమస్యలపై తీసుకున్న నిర్ణయాలపై తప్పనిసరిగా కార్యాచరణ అమలు చేయాలన్నారు. ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని సరిచేసి, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల లబ్ధిని పూర్తిగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో జాయింట్ ఎల్పీఎంల వల్ల సంక్షేమ పథకాలు అందగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని వ్యక్తిగతంగా మ్యుటేషన్ చేసి రైతులకు లబ్ధి చేకూరేలా త్వరితగతిన సంబంధిత రైతుల పేర్లతో మార్పు చేసి ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి ఫండ్ తో కేంద్ర నిధులు మ్యాచింగ్ ద్వారా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇందులో కేంద్ర నిధులు ఎంత రాష్ట్ర నిధులు ఎంత అన్నది స్పష్టత ఉండాలి అన్నారు. అలాగే 2014- 19 లో ఉపాధిహామీ పథకం క్రింద మంజూరు అయి మొదలు పెట్టి పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులు త్వరగా చెల్లించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

అలాగే ఉపాధిలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేసిన పనులకు సంబంధించిన బిల్లులు కూడా చెల్లింపు చేయడానికి చర్యలు వేగవంతం చేయాలన్నారు. ఇందుకు సంబంధించి పూర్తి నివేదికను కలెక్టర్ గారికి అందజేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ... ప్రతి మూడు నెలలకు ఒకసారి దిశా కమిటీ సమావేశం అవుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా అమలవుతున్న పథకాలు ఏ విధంగా అమలు అవుతున్నాయి వాటిలో లోపాలు ఉంటే ఏ విధంగా వాటిని పరిష్కరించుకొని ప్రజలకు అందించాలని ఈ కమిటీ ఏర్పాటు అయిందని తెలిపారు. ఈ కమిటీ ద్వారా ప్రజాప్రతినిధులు పలు సలహాలు సూచనలు తీసుకొని కేంద్ర ప్రభుత్వానికి వెల్లడించడం జరుగుతుందన్నారు. ఈ కమిటీ సభ్యులు సమావేశంలో లేవనెత్తిన అంశాలన్నిటిని నోట్ చేసుకున్నామని వాటిపై దృష్టి కేంద్రీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ... అమ్మడుగూరు గ్రామం మొత్తాన్ని దత్తత తీసుకొని ప్రతి ఇంటిపై సూర్య ఘర్ సోలార్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం ఎస్సీ ఎస్టీలకు పూర్తిగా ఉచితమని ఈ విషయాన్ని ప్రజలలో విస్తృతంగా వ్యాప్తి చేయాలన్నారు. జిల్లాలో హైరిస్కు ప్రెగ్నెన్సీ ఉన్నవారికి అతి తక్కువ ధరతో లభించే టర్బిలిన్ ఇంజక్షన్ ను తప్పనిసరిగా ఆసుపత్రులలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వైద్య సేవలలో భాగంగా అల్ట్రాసౌండ్ ట్రాన్స్ యూజర్ సౌకర్యాన్ని జిల్లా కేంద్రంలో ఒకటన్న ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే 2024-25లో పల్లె పండుగ ద్వారా మంజూరైన సీసీ రోడ్లలో ఎన్ని పూర్తి చేశారు, ఇంకా పూర్తి చేయాల్సిన వాటి చర్చించారు. నియోజకవర్గంలో సామాజిక మరుగుదొడ్లు 60 మంజూరు కాగా, ఇందులో 8 తప్ప, మిగిలినవన్నీ గ్రౌండింగ్ చేశారని, వీటిని పూర్తి చేయడానికి చర్యలు వేగవంతం చేయాలని కోరారు.

సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశులు మాట్లాడుతూ... రైతు పరపతి సంఘాల ద్వారా గోడౌన్లు కట్టి రైతులకు మంచి జరిగేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో నాలుగు నియోజకవర్గాలలో బ్రాంచ్ లు ఉన్నాయని, ఇంకను పుట్టపర్తి, మడకశిర, రాప్తాడులలో స్థలం కేటాయిస్తే గోడౌన్లు కట్టడానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇప్పటికే పాక్స్ ద్వారా కట్టిన గోడౌన్లను వినియోగంలోకి తీసుకురావాలని, ఎక్కడైనా గోడౌన్లకు రహదారి సౌకర్యం లేకపోతే ఉపాధి హామీలు రోడ్డు వేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు చేసుకుంటూ విద్యనభ్యసించాలి

**– టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు**

**–డే స్కాలర్స్ కు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఛైర్మెన్**





**అంకుశం న్యూస్ తిరుపతి జనవరి 7:** శ్రీ పద్మావతీ మహిళా జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినులు తమ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు చేసుకుంటూ విద్యను అభ్యసించాలని టిటిడి చైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు కోరారు. శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో కళాశాల వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన టిటిడి ఛైర్మెన్ డే స్కాలర్స్ కి మధ్యాహ్న భోజన పథకాన్ని బుధవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఛైర్మెన్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు ఎంతో ఆశతో చదివిస్తున్నారని, కనుక పట్టుదలతో విద్యను అభ్యసించి అంచెలంచెలుగా ఎదిగి బంగారు భవిష్యత్తును ఏర్పరచుకోవాలని ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులకు సూచించారు. ఇంటర్మీడియట్ విద్య బంగారు భవిష్యత్తుకు పునాది వేసే సదవకాశమన్నారు. ఈ దశలో మీరు వేసే ప్రతి ప్రయత్నం, తీసుకునే ప్రతి నిర్ణయం జీవితాన్ని ఉన్నత స్థాయిలో నిలబెడుతుందన్నారు. సాధారణ రైతు కుటుంబంలో పుట్టినా నిరాశపడకుండా కష్టంతో టిటిడి ఛైర్మెన్ స్థాయికి వచ్చానన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని, అవి సాధించే వరకు ప్రయత్నం ఆపరాదని విద్యార్థినులకు సూచించారు.

ఇంతటి పోటీ ప్రపంచంలో పద్మావతి జూనియర్ కళాశాల గత సంవత్సరం పరీక్షల ఫలితాల్లో 97 శాతం రాణించడం అభినందించదగ్గ విషయమని, ఈసారి 100శాతం ఫలితాలు సాధించి టిటిడి సంస్థకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. డే స్కాలర్స్ కి మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అనంతరం క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించిన విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం డేస్కాలర్స్ విద్యార్థినిలకు ఏర్పాటు చేసిన మధ్యాహ్నభోజన పథకాన్ని ప్రారంభించి వారితోపాటు కలిసి భోజనం చేశారు. శ్రీ పద్మావతీ మహిళా జూనియర్ కళాశాలలో డే స్కాలర్స్ కు కల్పించిన సదుపాయం ద్వారా 436 మంది విద్యార్థినులకు లబ్ది చేకూరుతుంది.

అంతకుముందు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. భువనేశ్వరి కళాశాల సమగ్ర నివేదికను నివేదించారు. గత సంవత్సర పరీక్షల ఫలితాలలో సమిష్టి కృషితో 97 శాతం ఫలితాలు వచ్చాయన్నారు. కళాశాల వార్షికోత్సవ ప్రారంభంలో విద్యార్థినులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శ్రీమతి పనబాక లక్ష్మీ, జి. భానుప్రకాష్ రెడ్డి, ఎస్. శాంతారామ్, నరేష్ కుమార్, డీఈవో డా. టి. వేంకట సునీలు, కళాశాల అధ్యాపకులు, ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి చేరాలి

**ఆర్.అండ్.బి అతిథి గృహంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం**



**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 7:** ఈనెల 9న ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు అందజేయనున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం ఆర్.అండ్.బి అతిథి గృహంలో ఆయన పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. పశు సంవర్ధక శాఖ, హౌసింగ్, మెప్మా, ఐసిడిఎస్, మార్కెటింగ్ శాఖ అధికారులతో విడివిడిగా సమీక్ష నిర్వహించారు. శాఖల వారిగా ఉన్న పథకాలు, వాటి పురోగతి, లబ్ధిదారులకు అందుతున్న సాయం గురించి ఎమ్మెల్యే ఆరా తీశారు. పశుసంవర్ధశాఖ జేడీతో సమావేశం నిర్వహించి.. జిల్లా కేంద్రంలో ఉన్న పశు వైద్యశాల గురించి ఆరా తీశారు. ఇక్కడున్న పశువులకు మెరుగైన వైద్యం అందించాలని.. అలాగే ఆసుపత్రి పరిసరాల్లో మంచి వాతావరణం ఉండాలని ఆదేశించారు. గృహ నిర్మాణశాఖ అధికారులతో జరిగిన సమీక్షలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కార్యక్రమం గురించి చర్చ జరిగింది. ఇప్పటికే ఇళ్ల నిర్మాణాలకు దరఖాస్తు గడువు ముగిసిన నేపథ్యంలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఇళ్ల నిర్మాణాలకు అర్హత పొందిన వారికి ఈనెల 9న మంజూరు పత్రాలు అందేజేయాలని నిర్ణయించారు. మెప్మా విభాగంలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం గురించి చర్చ జరిగింది. పీఎం సూర్య ఘర్ పథకంకి ఎంత మంది దరఖాస్తు చేసుకున్నారు.. ఎంత మందికి రుణాలు వచ్చాయి.. ఇంకా ఎంత మందివి పెండింగ్ లో ఉన్నాయన్న వాటి మీద ఆరా తీశారు. ఈ పథకం గురించి ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన సూచించారు. ఇటు ఐసీడీఎస్ అధికారులతో జరిగిన సమావేశంలో అంగన్వాడీలపై వస్తున్న ఫిర్యాదుల గురించి చర్చించారు. కొన్ని కేంద్రాల్లో అపరిశుభ్రవాతావరణ ఉండటం అలాగే పోషకాహార పదార్థాలు సక్రమంగా అందడంలో లోపాలపై వస్తున్న ఫిర్యాదులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం ఎక్కడో ఒక చోట ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తుండాలని.. ఎక్కడ తప్పిదాలు కనిపించినా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అందాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధికారులకు సూచంచారు.

## పశుసంవర్ధక శాఖ ద్వారా 150 ముస్తాబు కిట్ల పంపిణీ

**జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా**



**అంకుశం న్యూస్ నంద్యాల్, జనవరి 07 :-** సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టితో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 150 ముస్తాబు కిట్లను పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఛాంబర్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్, బీసీ హాస్టళ్లలోని విద్యార్థులకు అందజేయాల్సిన ముస్తాబు కిట్లను సంబంధిత అధికారులకు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి గోవింద నాయక్, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముస్తాబు కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. చిన్న వయసులోనే పరిశుభ్రత అలవాట్లు అలవర్చుకోవడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఎదుగుతారని పేర్కొన్నారు ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## పోలీస్ శాఖకు మీరు చేసిన సేవలు ఎంతో విలువైనవి

**– పదవి వీరమణ పొందిన యాడికి ఎస్సై ను సన్మానించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్**





**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జనవరి 7 :**అనంతపురం జిల్లా పోలీస్ శాఖలో మీరు చేసిన సేవలు ఎంతో విలువైనవని మీ సేవలు పోలీస్ శాఖ గుర్తించుకుంటుందని జిల్లా ఎస్పీ పి జగదీష్ అన్నారు. సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు అధికారులు పదవి వీరమణ పొందడం అభినందనీయమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. జిల్లా స్పెషల్ బ్రాంచిలో పని చేస్తూ ఇటీవల యాడికిలో అటాచ్మెంట్ పై ఉన్న ఎం.వి.రమణ పదవి వీరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్లో ఎస్సై దంపతులను శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేసిన జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ.. శేష జీవితం సంతోషంగా గడపాలని... ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించిన జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పవన్ కుమార్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో ప్రజలకు బాధ్యతగా సేవ చేయండి.

**– నూతన ఆశా వర్కర్లు కు నియామక పత్రాలు అందించిన పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**





**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి జనవరి 07:** క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎంతో బాధ్యతాయుతంగా సేవలందించాలని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆశా వర్కర్లకు సూచించారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని ఏడు మంది ఆశ వర్కర్లకు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లి సింధూర రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, నూతనంగా నియామక పత్రాలు అందుకున్న ఆశ వర్కర్లు క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని సూచించారు.మీకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొని రావాలని కోరారు. మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం లభించడం ఎంతో అదృష్టం అన్నారు. ఈ బాధ్యతలు ఇచ్చిన ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని జీవితాంతం గుర్తు పెట్టుకోవాలని కోరారు. ఆశా వర్కర్లుగా నియోజవర్గానికి చెందిన అశ్విని సుష్మ యశోద జానకి లీలావతి ,పుష్ప లకు నియామక పత్రాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కేతుల మీదుగా అందజేశారు. అనంతరం ముగ్గుల పోటీలకు సంబంధించిన పోస్టర్లు, ఫ్లెక్సీలు , మీడియా క్యాలెండర్లు ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఏఓ సురేష్ బాబు డాక్టర్లు వెంకటేష్ దీప్తి భవ్య నాగ దుర్గాదేవి కూటమి పార్టీల సర్పంచ్ పెద్దన్న నాయకులు కన్వీనర్లు బోయ రామాంజనేయులు , విజయ్ కుమార్ వలిపి శ్రీనివాసులు , మెలే శంకర్ ,సింగిల్ విండో అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి, శ్రీరాములు ,శ్రీరాం నాయక్, బొమ్మయ్య, పుల్లప్ప, భరత్ వీరనారాయణ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యజీవితంలో భగవద్గీతలో ఉన్న సారాంశాన్ని ఆచరించడం ఎంతో ముఖ్యం

**– ఐదవ రోజు త్యాగరాజ ఆరాధన ఉత్సవాల్లో రాధామనోహర్ దాస్**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జనవరి:** శ్రీ శారదా సంగీత కళా సమితి అనపర్తి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 27వ శ్రీ త్యాగరాజ స్వామి వారి ఆరాధన ఉత్సవాలు స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో ఈరోజు కార్యక్రమంగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త స్వామి వివేకానంద ఎక్సలెన్స్ పురస్కార గ్రహీత బ్రహ్మశ్రీ రాధామనోహర్ దాస్ "నిత్యజీవితంలో భగవద్గీత ఆచరణ" అనే అంశం మీద ప్రవచనం జరిగింది. భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పిన విధంగా మనిషి ఫలాపేక్షరహితంగా సత్కర్మలు చేయాలని అలా చేసినట్లయితే భగవద్ అనుగ్రహం తప్పక కలుగుతుందని ఉద్బోధించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసినటువంటి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, ప్రముఖ నేత్రవైద్యులు తేతలి సత్యనారాయణ రెడ్డి, ఈరోజు కార్యక్రమానికి సౌజన్యం వహించినటువంటి ఎస్ బి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సత్తి బులిస్వామి రెడ్డి, అతిథిగా విచ్చేసిన మండ వెంకటరెడ్డి (శ్రీను) జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు.



కార్యక్రమానంతరం మాజీ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, ఈ కార్యక్రమానికి సౌజన్య వహించిన శ్రీ సత్తి బులిస్వామి రెడ్డి శ్రీ రాధా మనోహర్ దాస్ ని ఘనంగా సత్కరించారు. సమితి కార్యవర్గ సభ్యులతో పాటు అనపర్తి పరిసర ప్రాంత ప్రజలు విశేషంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రామాంజనేయులు వైకుంఠ సమారాధనలో పరిటాల సునీత, శ్రీరామ్

**– గత నెల 24న అమెరికాలో మరణించిన రామాంజనేయులు**

**– బెంగళూరులో జరిగిన వైకుంఠ సమారాధన కార్యక్రమం**

**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 7:** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మరిది (చెల్లెలు భర్త) గుంటూరు రామాంజనేయులు వైకుంఠ సమారాధన కార్యక్రమం బెంగళూరులో నిర్వహించారు. ఆత్మకూరు మండలం పి.సిద్ధరాంపురం గ్రామానికి చెందిన గుంటూరు రామాంజనేయులు గత నెల 24వ తేదిన అమెరికాలో గుండెపోటుతో మరణించారు. పరిటాల సునీత చెల్లెలు లక్ష్మీ భర్త అయిన రామాంజనేయులు దంపతులు బెంగళూరులో స్థిరపడ్డారు. వారి పెద్ద కుమారుడు మంజునాథ్ కు ఇటీవల కుమారుడు జన్మించగా గత నెల 13వ తేదీన రామాంజనేయులు దంపతులు అమెరికా వెళ్లారు. కుటుంబ సభ్యులంతా సంతోషంగా గడుపుతున్న సమయంలో.. రామాంజనేయులు తెల్లవారుజామున హఠాత్తుగా గుండెపోటుతో మరణించారు. గత బుధవారం రోజు అమెరికా నుంచి రామాంజినేయులు పార్థివదేహం బెంగళూరుకు తీసుకొచ్చి అక్కడే అంత్యక్రియలు నిర్వహించారు. ఈ బుధవారం బెంగళూరులో రామాంజినేయులు వైకుంఠ సమారాధన కార్యక్రమం నిర్వహించగా.. ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. రామాంజినేయులు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. రామాంజినేయులు మృతి నుంచి భార్య, పిల్లలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.





## కేశినేని శివనాథ్ ను కలిసిన తిరువూరు పట్టణ నాయకులు


**– 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీ కేశినేని శివనాథ్**



**అంకుశం న్యూస్ విజయవాడ జనవరి 7 :** తిరువూరు పట్టణం తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు, శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు, తిరువూరు బ్రాహ్మణ షరిషత్ సభ్యులు బుధవారం ఎంపీ కేశినేని శివనాథ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఎంపీ కేశినేని శివనాథ్ ను కలిసి నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. పండితులు ఆశ్వీరచనం అందించారు. అనంతరం సీనియర్ నాయకులు కందిమళ్ల శేషగిరిరావు రూపొందించిన 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో తిరువూరు పట్టణం టిడిపి అధ్యక్షుడు మల్లెల శ్రీనివాస్, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పర్వతం శ్రీనివాసరావు, శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ జంగాల మురళీకృష్ణ, స్టేట్ హాజ్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ హుస్సేన్, శాలివాహన సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ జీడిమళ్ల సత్యవతి, 20 వ వార్డు అధ్యక్షుడు, కార్యదర్శులు , తిరువూరు బ్రాహ్మణ షరిషత్ చైర్మన్ అరిపిరాల వెంకటప్పయ్య శాస్త్రి, పండితులుభవానీ రాధకృష్ణ, కె.శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

## కందికుంట కు గజమాల సత్కారం!

**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 7:** చేనేత రంగం ఆశాజ్యోతి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ని ఆయన నివాసం లో ధర్మవరం చేనేత ప్రముఖులు టీడీపీ నాయకులు సందా రాఘవ, సందా రవీంద్ర సోదరులు స్వయంగా కదిరి లోని కందికుంట నివాసం లో కలిసి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. తమ ప్రియమైన నేత కు గజమాల తో సత్కరించారు. ఈసందర్భంగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ తన పట్ల ధర్మవరం చేనేత ప్రముఖుల అభిమానం మరువలేనిది అని అన్నారు



# బెస్త్ కులస్తులు ఐక్యంగా ఉండాలి

**– రాయదుర్గంలోనిడి.కొండాపురంలో బెస్త్ సేవా సంఘం ఏర్పాటు!**

**అంకుశం న్యూస్ రాయదుర్గం జనవరి 7 :**బెస్త్ కులస్తులు అందరూ ఐక్యంగా ఉండాలని కలసికట్టుగా ముందుకు కదరాలని రాజకీయంగా మన కులానికి ప్రాధాన్యత వచ్చే విధంగా పోరాటం చేయాలని బెస్త సంఘం అధ్యక్షులు రమణ పిలుపునిచ్చారు. ఈరోజు రాయదుర్గం నియోజకవర్గం డి.కొండాపురం గ్రామంలో బెస్త సేవా సంఘం గ్రామ శాఖను ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కె.వి. రమణ మాట్లాడుతూ,బెస్త జాతి సంరక్షణ కోసం సంఘం చాలా అవసరమని,సంఘం వల్లనే ఐకమత్యం పెరిగి తమ అవసరాలను తీర్చుకోవడం జరుగుతుందని, కొండాపురం గ్రామం లో బెస్తలు స్మశాన సమస్య ఎదుర్కొంటున్నారని సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కొనుకోవాలని మరియు తమ కులదైవ మైన గంగమ్మ దేవాలయాన్ని నిర్మించుకోవడానికి ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే సహకరించాలని కోరడమైనది. అంతేకాకుండా బెస్తలు రాజకీయంగా ఎదగాలని, అన్ని సమస్యలకు పరిష్కారం రాజకీయ వ్యవస్థ ఒక్కటేనని ఆ రాజకీయ వ్యవస్థలో బెస్తలు బలంగా లేకపోవడమే మన బలహీనత అని ఆ బలహీనతను అధిగమించి, రాజకీయంగా ఎదగాలని అందుకు జిల్లా బెస్త సేవా సంఘం అన్ని విధాలుగా సహకారిస్తుందని తెలియజేశారు.



అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులుగా బెస్త మహేష్, ఉపాధ్యక్షులు శివ,ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు డి.నాగేంద్ర, కార్యదర్శిగా,సురేష్, సహాయ కార్యదర్శి యు.సురేష్, ట్రెజరర్ జి రాఘవేంద్ర. 20మంది కమిటీ సభ్యులు.ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గంగప్ప శింగనమల బెస్త సేవా సంఘం కార్యదర్శి నారాయణస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్, జిల్లా నాయకులు శంకర్,పూలచెర్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సామూహిక భోజన కార్యక్రమం జరిగింది.

# అనంతశ్రీనగర్ కాలనీలో సీసీ రోడ్డు ప్రారంభం

**– ఒక్క శ్రీనగర్ కాలనీలో రూ.2కోట్లతో సీసీ రోడ్లు**

**– ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్**





**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 7:** మెడికల్ కళాశాలు, విద్యుత్ ఛార్జీల మీద మాట్లాడే నైతిక హక్కు జగన్ రెడ్డికి లేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రుద్రంపేట పంచాయతీలోని శ్రీనగర్ కాలనీలో 47లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రోడ్డు ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 18నెలల కాలంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న రోడ్లను పూర్తి చేస్తున్నామన్నారు. ఒక్క శ్రీనగర్ కాలనీలో రూ.2కోట్లతో సీసీ రోడ్లు వేశామన్నారు. అర్బన్ నియోజకవర్గంలోని 4పంచాయతీల్లో రూ.4కోట్లతో రోడ్లు వేశామన్నారు. మరో రూ.25కోట్ల డ్రైనేజీలు నిర్మించబోతున్నట్లు చెప్పారు. గత ఐదేళ్లలో నగరంలో ఒక్క కిలోమీటర్ సీసీ రోడ్డు కూడా వేయలేదని విమర్శలు చేశారు. డంపింగ్ యార్డును క్లియర్ చేయడంతో పాటు రోడ్లను పూర్తి చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి రానా తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి హిదయతుల్లా, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు, టిడిపి జిల్లా కార్యదర్శి కొనంకి గంగారామ్, కార్పొరేటర్ బాలాంజనేయులు, డైరెక్టర్లు పరమేశ్వర్, కడియాల కొండన్న, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, కాయగూరల శ్రీధర్, సాయిరామయ్య చౌదరి, గోళ్ళ సుధాకర్ నాయుడు, కేశవ నాయుడు, తొండపునాటి రమేష్, గోపాల్ గౌడ్, చేపల హరి భక్తవత్సలం నాయుడు, బోయపాటి బాలప్ప, కదిరప్ప, మల్లెల దుర్గేష్, ఈడిగ నాగభూషణం, వడ్డే భవాని, దాడి మల్లికార్జున, సికిందర్, రాజేష్, బోయ పోతులయ్య, శ్రీనివాస్ గౌడ్, సుభాష్ చంద్రబోస్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పవరం గ్రామ సర్పంచ్ కర్రి బుల్లిమోహన్ రెడ్డి గౌరవ వేతనశీ వస్తువులు రూపంలో పారిశుధ్య కార్మికులకు అందచేసిన నల్లమిల్లి

**– పారిశుధ్య కార్మికులకు తన గౌరవవేతనాన్ని పంచిపెట్టిన సర్పంచ్**



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జనవరి:**అనపర్తి మండలం కొప్పవరంలో కొప్పవరం గ్రామ సర్పంచ్ కర్రి బుల్లిమోహన్ రెడ్డి గౌరవ వేతనశీ రూ.82,000/- ఫ్రిడ్జ్ లు, వాషింగ్ మిషన్ మరియు వెండి పట్టిలు లాంటి వస్తువుల రూపంలో పారిశుధ్య కార్మికులకు అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతులు మీదుగా అందచేసారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల,కొప్పవరం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీజీబీ మేనేజర్



**కనిగిరి జనవరి 7 అంకుశం న్యూస్:** కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ను బుధవారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఇల్లూరి గోపాల్ రెడ్డి పామూరు పట్టణంలోని దారపనేని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని, డిపాజిట్ల ద్వారా నగదు జమ చేయాలని కోరారు. స్పందించిన దారపనేని ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని, సకాలంలో రైతులకు పంట రుణాలు ఇచ్చే విధంగా చూడాలని దారపనేని పేర్కొన్నారు. అనంతరం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు యరశింగు రాయుడు మేనేజర్ ఇల్లూరి గోపాల్ రెడ్డిని పట్టు వస్త్రంతో సన్మానించారు.

## జనసేన పార్టీ కార్యాలయం లో సమావేశం!




**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 7:** జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశం లో పార్టీ నాయకులు బెస్త శ్రీనివాసులు మాట్లాడుతూ విజయవాడలో బీసీ భవనం నందు రాష్ట్ర బీసీ చేనేత జౌళి మంత్రివర్యులు సవితమ్మ సమక్షంలో రాష్ట్ర బెస్త సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా బెస్త శ్రీనివాసులు ప్రమాణస్వీకారం చేయడం జరిగిందని తనకు ఈ పదవి రావడానికి గల ముఖ్య కారణం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి అని ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని ఆయన ఆదేశాలని అనుసరిస్తూ పార్టీ సూచనలు పాటిస్తానని తెలియజేశారు. అదేవిధంగా మత్స్యకారులకు ఇంతకుముందు ప్రభుత్వంలో ప్రమాదవశాత్తు చనిపోతే అప్పుడు 5 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఉండేదని అది ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక 10 లక్షలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని అలాగే మత్స్యకారులకు చాపలు చెడిపోకుండా ఉండడం కోసం ఐసు బాక్సులు, బోట్లు, సొసైటీలు, వలలు కూటమి ప్రభుత్వంలో తప్పకుండా వస్తాయని తెలియజేశారు. మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం నుండి ఎల్లవేళలా సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయని పేర్కొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయం లో సమావేశం!

**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 7:** జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశం లో పార్టీ నాయకులు బెస్త శ్రీనివాసులు మాట్లాడుతూ విజయవాడలో బీసీ భవనం నందు రాష్ట్ర బీసీ చేనేత జౌళి మంత్రివర్యులు సవితమ్మ సమక్షంలో రాష్ట్ర బెస్త సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా బెస్త శ్రీనివాసులు ప్రమాణస్వీకారం చేయడం జరిగిందని తనకు ఈ పదవి రావడానికి గల ముఖ్య కారణం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి అని ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని ఆయన ఆదేశాలని అనుసరిస్తూ పార్టీ సూచనలు పాటిస్తానని తెలియజేశారు. అదేవిధంగా మత్స్యకారులకు ఇంతకుముందు ప్రభుత్వంలో ప్రమాదవశాత్తు చనిపోతే అప్పుడు 5 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఉండేదని అది ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక 10 లక్షలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని అలాగే మత్స్యకారులకు చాపలు చెడిపోకుండా ఉండడం కోసం ఐసు బాక్సులు, బోట్లు, సొసైటీలు, వలలు కూటమి ప్రభుత్వంలో తప్పకుండా వస్తాయని తెలియజేశారు. మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం నుండి ఎల్లవేళలా సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయని పేర్కొన్నారు.




## పంచాయతీలను ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రథమ కర్తవ్యం

**–ఎంపీడీఓ బి.విజయలక్ష్మి**



**రాప్తాడు అంకుశం న్యూస్ జనవరి 7 :**మండలంలోని ఎం.బండమీద పల్లి, మరూరు పంచాయతీలను అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రథమ కర్తవ్యం అని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి అన్నారు. బుధవారం టీడీపీ మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, మరూరు సొసైటీ చైర్మన్ గోనుగుంట్ల గోపాల్ తో కలిసి పల్లె పండుగ 2.0లో భాగంగా రూ.43 లక్షల ఉపాధి హామీ పథకం నిధులతో నూతన సీసీ రోడ్లను నిర్మించేందుకు భూమి పూజ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వివిధ రకాల పథకాలను అమలు చేసి ప్రజలకు లబ్ది చేకూర్చామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ బి.అశోక్ బాబు పీఆర్ ఏఈ కిషోర్ బాబు, ఏపీఓ ఎ. సావిత్రి, పంచాయతీ కార్యదర్శులు కుళ్ళాయి నాయుడు, విజయ్ కుమార్, హిందూపురం పార్లమెంటు ఆర్గనైజింగ్ కార్యదర్శి బోయ వెంకటరాముడు, నెట్టెం లక్ష్మీనారాయణ, మరూరు కేశవ, మేనక, ఫీల్డ్ అసిస్టెంట్లు ఎం.సుధాకర్, కదిరప్ప, నాయకులు ఉమాపతి, వీరనారప్ప, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.